# ప్రేమలేఖ

శ్రీ భమిడిపాటి

చీకటీ, చినుకు. స్టేషను చేరుకున్నా మరోపదినిమషాలకల్లా “గుఫ్” అని ఆయాసపడుతూవచ్చి ఆగిందిరైలు.

బండిలో కాలుపెట్టాను అందరి మొహాల్లో అదో భావం అగుబడుతూంది. “భూతాల్లా” ఒళ్లెల్లా కప్పేసుకుని, — చూడకపోతే ఏమనో? రెండుకళ్లూ బయలుపెట్టారు.

‘ఠణగోణ” ధ్వనితో కదిలింది రైలు. నిరాశతో చూచాను నాల్గువైపులా, ఏముందీ? చీకటీ—చినుక్కూ!

మధ్యరాత్రి. మహాగోలగావుంటే మెలుకువవచ్చేసింది. ముసుగులోంచే చూచాను. ఎవరో “మనుచరిత్ర” లో పధ్యాలు బిగ్గరగా చదువుతున్నాడు. నాకు జాలి వేశింది. ఆ పధ్యాలు నువ్వొనాడు చదివావు.— జ్ఞాపకముందీ? — ఎంతహాయి కల్పించాయి! ఇప్పుడంతబాధ నిస్తున్నాయి !

అలా మనసులోనే మాట్లాడుకుంటూ ఎప్పుడో నిద్రపోయాను. “కమ్మని కలలు” కంటూంటే కలతనిద్రలో టికెట్టు కలెక్టరు కఠోరస్వరం కదిలించేశింది. నాకు మహాకోపం వచ్చిందిసుమా! ఏమనగలం?

తెల్లవారేసరికి చేరుకుంది బండి విజయనగరం. అక్కడబండీ మారాలి.

నా చిన్నసంసారంతో ఓమూల కూర్చున్నా బండిలోబండిలో. వాళ్లమాట లేవోవో చెవినిపడుతున్నాయి. పాటించలేదు నేనువాట్ని.

నిజంగా రైలుప్రయాణం ఎంత జ్ఞానం ప్రసాదిస్తుందనుకున్నావు? వైరాగ్యంపుట్టించడంలో రైలంతటిమహాజ్ఞాని మరిలేనేలేదు!

వాళ్లు ఆయాచకులంటామే — వారి నోటంటవచ్చే ఒక్కొక్కమాట — చాలు జీవితంకి. వింటూంటే ఈ జీవితం, “ఈ లోకం ఎందుకా?” అనిపిస్తుంది. “అంతా అబద్ధమే!” అనిపిస్తుంది.

ఈమాటంటే నీకు కోపం రాదుగదా! నీయందు, నీ ప్రేమయందు నాకలాటిసందేహమెన్నడూ లేదు—ఈ శరీరంలో ప్రాణమున్నంతవరకు.

రైలుకేగానీ ప్రాణముంటే, బుద్ధివుంటే, యింతటిపాపాని కొప్పుకోదు. నాలాగ ఎందరెందరు సంతాపహృదయాల్ని దూరంచేస్తూ ఆపాపం మోస్తోందిగదా!

ఆస్టేషనులో అల్లుడితోకూడ అమ్మాయిని విడిచేందుకుతల్లీ, అన్నగారు వచ్చారు.

బండికదలిపోతూంటే, వారిహృదయం కరిగిపోయింది. ఆ ప్రేమలో తన్మయులై

తమ్మ్మతాము మరచిపోయారు. పట్టుకున్న బండి వదలరు.

'గార్డు' అదిచూచి దిగి ముసలిదాన్ని బలవంతాన ఈడ్చేశాడు.

"అమ్మా!" అంటూ అంతదూరాన్ని పడ్డదామె. జవాబుకూడ వినిపించుకునే భాగ్యం లేకపోయింది.

చెట్టంతమనిషి, అన్నగారి, ఛాతిమీద కొట్టి దూరంగా తోసేశాడు. కదలకుండానే వుండిపోయాడాయన. ప్రేమానుబంధ గనుక — లేకుంటే ఆ ఎండుదోర ఏమూల! ఒక్క గుద్దుతో ఎముకలపిండిచేసేడూ ?

బండిలో అమ్మాయి 'కెవ్వు' మంటూన్న కుఱ్ఱాడ్ని ఓదార్చుతూంది.

పెద్దలు వచ్చేరంటే గంటలాగే బండి. ఆఖరుచూపు—తిరుగా ఆ జన్మలో చూడ గలిగేభాగ్య ముందోలేదో—ఆ కన్నతల్లి కి. తనకూతురతో ఆనందమైన ఆ మధురక్షణం ఆగలేదూ !

ఇదేలోకం !

ప్రేమానుబంధ మెంతటిదో వాళ్ల కేం తెలుసు ? ప్రేమకు స్థానంలేదు. ఈమాన వుల్లో! పాపం! ప్రేమలేని జీవనంగడిపే ఈ ప్రాణుల్నిచూస్తే నాకు 'ఎడారి ఒంటెలు' జ్ఞాపకమొస్తాయి !

ఈలాటి సంఘటనలు చూస్తూ, నన్నూ లోకాన్ని మరచిపోయాను. నిన్నూ మరచి పోయానంటే ఆశ్చర్యమేమిటి ?

"ఏమిటాలా అంటాడు? " ఈ మహాజ్ఞాని అంటావు. అవును! అంతా జ్ఞానులమే! ప్రతీ వాడూఅజ్ఞానే! "ప్రేమలేఖ" "విరాగలేఖ" గా మారిందని కోపమా ? లేదులే! మరచి పోగలనూ — వెన్నెలరాత్రుల్లో, పువ్వుల నావలమీద నవ్వుకుంటూ మనంచేసే విహా రాలు. నన్ను ఆనందాతిరేకంలో ఆడించే నీ అమరగానము

"ప్రేమఝురీపావనమూ..."

అంత ఆనందంలోకూడ నువ్వు వైరాగ్యమే బోధించావు తెలుసా !

లోకం అంతా యింతే !
మనం లోకులం !
మరెలాగుంటాం ?


## చేతిపనుల
## వర్తక రహస్య బోధిని

సబ్బులు, సెంటులు, పరిమళతైలములు, బాణసంచ, అత్తరు, పన్నీరు, పిప్పరమెంటు, మందులు మొద లగునవి సులభముగా తయారుచేయు పరిశ్రమలు 500 గలవు. ధర 1 రూపాయి, పోస్టుఖర్చులు 5 అణాలు.

### కొక్కోకము

స్త్రీ పురుష రహస్యములు 64 చిత్రపటములతో 302 పేజీలుగల పెద్ద పుస్తకము. ధర రు 1-0-0. పోస్టు ఖర్చు రు. 0-5-0 లు. ఇందులో స్త్రీపురుష శృంగార రహస్యములు, శయ్యాగృహ మర్మములు గలవు.

### దాంపత్య మర్మములు

పడకటి ముచ్చటలు, రతి సంబంధమయిన అనేక మర్మవిషయము లిందు గలవు. 9 పటములలో 102 పేజీలు గల పెద్దపుస్తకము. ధర రు. 0-8-0. పోస్టు ఖర్చులు 0-5-0. కొక్కోకము, దాంపత్యమర్మములు ఒకేదఫా రెండుకొనిన పోస్టుఖర్చులతో రు. 1-12-0.

### మహారాజ పుస్తకశాల

అరుణాచలమొదలి వీధి, 18 బీటు, మద్రాసు.